దేశంలో ప్రముఖ శాస్త్రీయ సంస్థలు

1. ICRISAT పూర్తి పేరు?

జ. ఇంటర్ నేషనల్ క్రాప్ట్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ సెమిఎరిడ్ ట్రాపిక్స్

2. ఇక్రిసాట్ పరిశోధనా సంస్థ ఎక్కడ ఉంది?

జ. హైదరాబాద్

3. ఇక్రిసాట్‌లో పరిశోధనలు వేటిపై జరుగుతున్నాయి?

జ. ఉష్ణమండల దేశాల్లోని పంటమొక్కల మీద

4. నేషనల్ బొటానికల్ పరిశోధనా సంస్థ ఎక్కడ ఉంది?

జ. లక్నో

5. వృక్ష శాస్త్రంలో పరిశోధనలు జరిపే సంస్థ?

జ. నేషనల్ బొటానికల్ పరిశోధన సంస్థ

6. వ్యవసాయ ఉత్పత్తులని, నూతన విధానాలని పెంచేందుకు కృషి చేస్తున్న సంస్థ?

జ. ఇండియన్ అగ్రికల్చరల్ పరిశోధనా సంస్థ

7. IARI అనే సంస్థ ఎక్కడ ఉంది?

జ. న్యూఢిల్లీ

8. న్యూట్రిషన్ పరిశోధన చేసే సంస్థ ఎక్కడ ఉంది?

జ. హైదరాబాద్

9. గోవాలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషియనోగ్రఫీ (NIO) వేటిపై పరిశోధనలు చేస్తుంది?

జ. సముద్రపు జంతువులపై శాస్త్రీయ అన్వేషణ

10. CCMB పూర్తి పేరు?

జ. సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ

11. కణ నిర్మాణం, కణ విధులపై పరిశోధనలు చేస్తున్న సంస్థ?

జ. సీసీఎంబీ

12. సీసీఎంబీ ఎక్కడ ఉంది?

జ. హైదరాబాద్

13. పత్తి వంగడాలను అభివృద్ధి పరిచే సంస్థ(CICR) ఎక్కడ ఉంది?

జ. నాగపూర్

14. కటక్‌లో ఉన్న సెంట్రల్ రైస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో వేటిపై పరిశోధనలు చేస్తారు?

జ. వరివంగడాలను, ఉత్పత్తులు పెంచుట

15. చెరకు వంగడాలను ఉత్పత్తులను పెంచడానికి చేసే పరిశోధనా కేంద్రం?

జ. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ షుగర్‌కేన్ రీసెర్చ్

16. మెడికల్ సైన్సెస్‌లో పరిశోధనచేసే కేంద్రం ఎక్కడ ఉంది?

జ. న్యూఢిల్లీ

17. పుణెలో ఉన్న పరిశోధనా కేంద్రం?

జ. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (NIV)

18. జీవ శాస్త్రం మీద పరిశీలనలు జరిపే సంస్థ?

జ. కణ, అణు జీవ శాస్త్ర కేంద్రం

19. H.G. ఖొరానా విద్యాభ్యాసం ఎక్కడ జరిగింది?

జ. పంజాబ్

20. దేని ఆవిర్భావంతో రసాయనిక విశ్లేషణ చర్యలను ఉపయోగించడం వల్ల జీవశాస్త్ర పఠనం విశ్లేషనాత్మక పఠనంగా మారింది?

జ. మైక్రోస్కోపు

21. పరిశ్రమలో జీవ శాస్త్రపద్ధతులను ఉపయోగించడం వల్ల ఏర్పడిన శాస్త్ర పరిజ్ఞానం?

జ. బయోటెక్నాలజీ

22. భౌతిక శాస్త్రం, జీవ శాస్త్రం కలయికతో ఏర్పడిన శాస్త్రం

జ. భౌతిక జీవ శాస్త్రం

23. జీవ శాస్త్రానికి, రసాయన శాస్త్రానికి మధ్య సంబంధాల ద్వారా ఏర్పడిన నూతన శాస్త్రం?

జ. జీవ రసాయన శాస్త్రం

24. వృక్షాల గురించి అధ్యయనం చేసే శాస్త్రం?

జ. వృక్ష శాస్త్రం

25. ఈ శాస్త్రం ద్వారా జంతువుల గురించి వివిధ కోణాల్లో వివరించవచ్చు?

జ. జంతుశాస్త్రం

26. వృక్షాల, జంతువుల అంతరనిర్మాణాన్ని తెలిపే జీవశాస్త్ర విభాగం?

జ. శరీర నిర్మాణ శాస్త్రం

27. జీర్ణక్రియ, శ్వాసక్రియ, రక్త ప్రసరణ, ప్రత్యుత్పత్తి మొదలైన శరీర అవయవాలు అవి చేసే క్రియల గురించి అధ్యయనం చేసే శాస్త్రం?

జ. శరీర ధర్మ శాస్త్రం

28. గుడ్డుదశ నుంచి ప్రౌఢదశ వరకూ జరిగే పెరుగుదల గురించి తెలిపే శాస్త్రం?

జ. పిండోత్పత్తి శాస్త్రం

29. వ్యాధి విజ్ఞాన శాస్త్రం దేని గురించి వివరిస్తుంది?

జ. వ్యాధి వల్ల జీవుల్లో కలిగే మార్పుల గురించి

30. వైరస్, బ్యాక్టీరియా, ఏకకణ జీవులు వంటి సూక్ష్మజీవుల గురించి అధ్యయనం చేసే శాస్త్రం?

జ. సూక్ష్మ జీవ శాస్త్రం

31. జీవులకు అవి నివసించే ఆవరణానికి మధ్య సంబంధాన్ని తెలిపే శాఖ?

జ. జీవావరణ శాస్త్రం

32. అణుజీవ శాస్త్రం అని ఏ శాఖను పిలుస్తారు?

జ. జన్యు శాస్త్రం

33. జన్యుశాస్త్రం దేని గురించి తెలుపుతుంది?

జ. అను వంశికత

34. ప్రపంచంలో జంతువుల విస్తరణని తెలిపే శాఖ?

జ. జంతు భూగోళ శాస్త్రం

35. ప్రస్తుత జీవుల పరిణామాన్ని తెలుసుకోవడానికి ఉపయోగపడే శాస్త్రం?

జ. పురాజీవ శాస్త్రం

36. గతించిన జీవులు వదిలిన ముద్రలను ఏమంటారు?

జ. శిలాజాలు

37. పాదముద్రలు, ఎముకలు, గింజల రూపంలో కన్పించే చిహ్నాలు వేటికి ఉదాహరణ?

జ. శిలాజాలు

38. పెన్సిలిన్ దేనికి ఉదాహరణ?

జ. సూక్ష్మజీవ నాశనికి ఉదాహరణ